విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, బుధవారం 24, సెప్టెంబరు 2025

## స్మార్టు రైస్ కార్డుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా జరగాలి

### జేసీ శివ్ నారాయణ్ శర్మ

**విశాలాంధ్ర-అనంతపురం టౌన్:** రేషను కార్డుదారులకు పంపిణీ చేయబడిన పాత రేషను కార్డుల స్థానములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రొత్తగా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయిన వాటిని సంబంధిత అధికారులు తప్పకుండా పర్యవేక్షించాలవి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కోరారు. మంగళవారం జేసి కార్యాలయంలో అధికారులతో స్మార్ట్ కార్డ్ లపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏటిఎం కార్డు పరిమాణంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, చౌక ధరల దుకాణం సంఖ్య,క్యూఆర్ కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్స్‌తో కొత్త స్మార్ట్ రైస్ కార్డులను కుటుంబానికి సంబందించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును రూపొందించి జిల్లా వ్యాప్తంగా అర్హులైన 6,57,828 రేషన్ కార్డుదారులకు సెప్టెంబర్ 15 నుంచే పంపిణీ చేయబడ్డాయి. ఇంత వరకు 4,88,102 స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ జరిగింది. స్మార్ట్ రైస్ కార్డులు చౌక ధరల దుకాణాలకు మ్యాపింగ్ చేసిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారులకు ఇంటి వద్దే బయోమెట్రిక్, ఐరిస్, ఓటిపి,ముఖం గుర్తింపు ద్వారా ఇంటి వద్దే పంపిణీ చేయాలన్నారు. సాంకేతిక సమస్యలేవైన ఉన్నట్లయితే వాటిని పరిష్కరించాలని జెసి కోరారు. 2025 జూన్ 30 వ తేది వరకు అర్హులైన లబ్ధిదారులకు వచ్చిన 6,57,828 స్మార్ట్ రైసు కార్డులను ఈ మొదటి దశలో 2025 జులై 1 వ తేది నుండి సెప్టంబరు 30వ తేదీ మధ్య అర్హత కలిగిన కార్డుదారులందరికి రెండవ దశలో పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలోని తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు సివిల్ సప్లయిస్ డిప్యూటి తహసీల్దార్లు సచివాలయ సిబ్బంది పనిచేయాలన్నారు.

## మోసగిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ఐఓకి వినతి

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం :** జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు జూనియర్ కళాశాలకు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయంలో సూపర్డెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ వంశీ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యా సంవత్సరానికి ఇంకా ఎనిమిది నెలలు గడువు ఉన్నప్పటికీ కొన్ని రోజులుగా జిల్లాలో నారాయణ, శ్రీ చైతన్య మరికొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పదవ తరగతి చదువు తున్న విద్యార్థులను ఇంటర్‌లో చేరేందుకు అడ్మిషన్ చేసుకోవాలని మాయమాటలు చెబుతున్నా వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అదేవిధంగా అబద్ధపు మాటలతో కోట్ల రూపాయలు కార్పొరేట్ విద్యాసంస్థలు దండు కుంటున్నాయనే విషయాన్ని ఆధారాలతో ఆర్ఐఓ దృష్టికి తీసుకెళ్లారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి నాని, నాయకులు బాబ్జాన్, సాయి, ప్రశాంత్, కుమార్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం మతపెద్దలు

### పార్టీ కండువా వేసి స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి

**విశాలాంధ్ర-గుంతకల్లు:** గుంతకల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ముస్లిం పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంగళవారం అనంతపురం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి, హాఫిజ్ అబ్దుల్ మాలిక్, డాక్టర్ అక్బర్ సాబ్, రహిమాన్ సాబ్, సున్ని గౌస్ పీరా, జమీల్ సాబ్, కరీం సాబ్, గోపాల్ తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి కు బుద్ధి చెప్పి గద్దె దింపుతూ కాంగ్రెస్ పార్టీలో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా షర్మిల రెడ్డి ని చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలిపారు.

## హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలి..

### కలెక్టర్ ఆనంద్ ఆదేశం

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం:** హెచ్ఐవితో జీవిస్తున్న వారందరికీ చికిత్స అందించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్.ఐ.వి. నియంత్రణ కార్యక్రమాలను పర్యవేక్షించే జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి అంచనాల ప్రకారం జిల్లాలో హెచ్ఐవితో జీవిస్తున్న వారిని అందరిని గుర్తించేందుకు ప్రణాళికలు రూపొందించి, గుర్తించిన వారందరినీ ఏ.ఆర్.టి. కేంద్రాలలో నమోదయ్యేలాగా ప్రోత్సహించి వారందరికీ చికిత్స అందించాలన్నారు. హెచ్ఐవి చికిత్స తీసుకోవడం ద్వారా వారిలో హెచ్ఐవి వైరస్ నియంత్రించబడుతుందని, అందువల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి హెచ్ఐవి మందులు వాడేవారు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఏ.ఆర్.టి కేంద్రాలలో మందులు వాడేవారు రకరకాల కారణాలవల్ల ప్రతినెల మందులకు రావటం లేదని, మందులు సక్రమంగా వాడకపోవటం వల్ల వచ్చే ఆరోగ్యపర ఇబ్బందులను వారికి తెలియజేసి మందులకు ఏ.ఆర్.టి కేంద్రాలకు వచ్చేలాగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాజిటివ్ నెట్ వర్క్ ప్రతినిధులు హెచ్ఐవితో జీవిస్తున్న వారిని కలిసి నచ్చజెప్పి ప్రతినెలా మందులు వాడేలా ప్రోత్సహించాలని కోరారు. ఏయే వయస్సు వారు ఏయే వర్గాల ప్రజలు హెచ్ఐవి బారిన పడుతున్నారనే విషయాలను విశ్లేషించాలని, అందుకు అనుగుణంగా వ్యాధి నియంత్రణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## ప్రధానమైన రోడ్లను వెడల్పు చేయండి..

**విశాలాంధ్ర-గుంతకల్లు :** పట్టణంలో ప్రధానమైన రోడ్లను వెడల్పు చేసి, వీధి కుక్కలను శునకశాలకు తరలించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.మహేష్ అన్నారు. మంగళవారం స్థానిక గుంతకల్ మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ జిల్లా సమితి నాయకులు మహేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్.గోపీనాథ్ మాట్లాడుతూ వీధికుక్కల కోసం శునకశాల ఏర్పాటు చేయాలని. అన్నారు. పట్టణంలో ప్రధాన రోడ్లలో డివైడర్స్‌ను ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమైన రోడ్లు వెడల్పు చేస్తే ప్రజలకు ,వాహనదారులకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. రద్దీ ప్రాంతాలలో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం వలన మహిళలు, వృద్ధులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. మెయిన్ రోడ్‌లో ఉన్న డ్రైనేజీ వెంటనే శుభ్రం చేయించాలని, అలాగే వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉండటం వలన ప్రజలు, పిల్లలు, వృద్ధులు ప్రతిరోజు కుక్కకాటులకు బలి అవుతూ అనారోగ్యం పాలవుతున్నారని, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జి.ఈశ్వరయ్య. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భార్యను చంపి భర్త ఆత్మహత్య...

**విశాలాంధ్ర-తాడిపత్రి:** భార్యను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన సజ్జలదిన్నె గ్రామంలో మంగళవారం వెలుగుచూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. భర్త ఆంజనేయులు భార్య జోత్స్నను గొంతు నులిమి చంపి, ఆ తరువాత ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దంపతులకు అఖిల్ (7) అంకిత్ (5) కుమారులున్నారు. ఈ ఘటన స్థలానికి సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కుటుంబ కలహాలే కారణం అని పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు భార్యా,భర్త మృతదేహాలను తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## యాడికి బ్రాంచ్ కెనాల్‌కు నీటి విడుదల

**విశాలాంధ్ర-యాడికి:** పెద్దవడుగూరు మండలం కదరగుట్టపల్లె గ్రామ సమీపంలోని హెడ్ రెగ్యులేటర్ నుండి ఉత్తర బ్రాంచ్ కెనాల్‌కు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం నీటిని విడుదల చేశారు. విడుదల చేసిన నీరు రాయలచెరువు చెరువుకు చేరుతుందని జెసిపిఆర్ తెలిపారు. రెండు నెలలుగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి యాడికి మండల ప్రజలకు నీళ్లు అందించాలని ఉద్దేశంతో కాలువలను సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేపించారని తెలిపారు. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా సెప్టెంబర్‌లో యాడికి బ్రాంచ్ కెనాల్‌కు నీటిని విడుదల చేశామన్నారు. సహకరించిన ఇంజనీర్లను టిడిపి నాయకులను అభినందిం చారు. కార్యక్రమంలో నీటి పారుదల ఇంజనీర్లు, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, చరణ్ పాల్గొన్నారు

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించండి..

### డీఆర్ఓ మలోలకు ఏఐవైఎఫ్ వినతిపత్రం అందజేత

**విశాలాంధ్ర-అనంతపురం :** రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల హామీలు తక్షణమే నెరవేర్చాలని డీఆర్ఓ మాలోలకు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రత్యేక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ పరిస్థితి తీవ్ర స్థాయికి చేరినప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేసి వెంటనే భర్తీ చేయాలి.నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందించాలన్నారు. ఎస్, ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి, విద్యార్హత ఆధారంగా వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర అశోక్, కన్నా, తేజ తదితరులు పాల్గొన్నారు.

## కనేకల్‌లో వైద్య శిబిరం

**విశాలాంధ్ర-కణేకల్లు :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "స్వస్థ నారి-సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం భాగంగా కనేకల్ పట్టణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని డా.మహమ్మద్ షరీఫ్ పర్యవేక్షణలో నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, పోషణ,పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి గ్రామ మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,ఏవైనా చిన్నపాటి అనుమానాలు ఉన్న వెంటనే స్కానింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో గ్రామస్తులకు బీపీ,డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేశారు. మహిళలు, కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు జాగ్రత్తలు, సరైన పోషకాహారం ప్రాముఖ్యత వివరించారు. కార్యక్రమంలో డాక్టర్స్ మహమ్మద్ షరీఫ్, మహేంద్ర, జయశ్రీ, నిరీష, రాజా, హర్ష, స్టాఫ్ నర్స్ తేజ, ధన ల్యాబ్ టెక్నిక్ శివ, వంశీ పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోండి

**విశాలాంధ్ర-గుత్తి:** మండలంలోని జక్కలచెరువు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జెడిఏ ఉమా మహేశ్వరీ విచ్చేశారు. ఈ సందర్భంగా నాగరాజు రైతు పత్తి పొలంలో కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించు కోవాలన్నారు. పత్తి పంటలో ఆశించు పురుగులు తెగుళ్ల వాటి నివారణ, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు తెలిపారు.. అలాగే మండలానికి జిపసమ్ 30 టన్నులు వచ్చుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గుత్తి ఏడీఏ వెంకటరాముడు, ఏఓ టెక్నికల్ శశికళ, వ్యవసాయ అధికారి ముస్తాక్ అహమ్మద్, నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

**విశాలాంధ్ర-శెట్టూరు:** ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని వైద్యాధికారి డా. నిఖిత పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలో బొచ్చుపల్లి గ్రామంలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథులుగా మలేరియాఅధికారి ఓబులయ్య డాక్టర్ నిఖిత, ఎంపీటీసీ నరసింహులు, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో, సూపర్వైజర్ మునియమ్మ ఏఎన్ఎం అంజనమ్మ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అఖిల, ఇంద్రజ, అంజలి,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

**విశాలాంధ్ర-శింగనమల:** మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో పంచాయితీల పురోగతి సూచిక వెర్షన్ వన్ జీరో శిక్షణా కార్యక్రమం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో భాస్కర్, ఈవోపీఆర్డిలు వివిధ శాఖల మండల అధికారులు హాజరైనారు. ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సర్పంచులు సమన్వయంతో పారదర్శకంగా అభివృద్ధికి దోహద పడాలన్నారు. మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## త్వరలో మ్యాజిక్ డ్రైన్స్ వర్క్ ప్రారంభం

**విశాలాంధ్ర-పామిడి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పామిడి మండలంలో "మ్యాజిక్ డ్రైన్స్ వర్క్ త్వరలో ప్రారంభించడం కోసం పామిడి పంచాయతీలో 60 మీటర్ల పొడవు గల మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి రూ.61,640 నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. ఈ డ్రైన్ల నిర్మాణం ద్వారా గ్రామాలను మరింత పరిశుభ్రంగా మార్చడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ పనులలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 27, 2025 శనివారం లోపు పామిడిలోని ఎంపీడీఓ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేజోష్ణ, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

### ఐఆర్ 30 శాతం ప్రకటించాలి ఎస్‌టీయూ డిమాండు

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం:** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగులో నున్న డీఏలు విడుదల చేసి, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని జిల్లా ఎస్టియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. మంగళవారం ఎస్‌టీయూ అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భం గా ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాం జనేయులు మాట్లాడుతూ అకాడమిక్ అంశాలు, వర్క్ బుక్‌లు, పరీక్షల తీరు, యాప్ లుతదితర వాటిని టీచర్లకు అంటగట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వీటన్నిటిని రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తీర్మానించారు. అదేవిధంగా కొత్తగా డిఎస్‌సికి ఎంపిక కాబడిన అభ్యర్థులకు సంఘ పక్షాన శుభాకాంక్షలు తెలియచేస్తూ వారందరిని మన సభ్యులుగా చేర్చుకోవాలని కలసికట్టుగా ప్రయత్నించాలని నారు. ఈ సమావేశంలో జిల్లా రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ ఫణిభూషణ్, సీనియర్ నాయకులు శివయ్య ఆచారి, రాష్ట్ర కౌన్సిలర్ కె.కృష్ణ మోహన్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి జి.నారాయణస్వామి, మండలాల నాయకులు ఎస్.చంద్రశేఖర స్వామి, ఎం శ్రీనివాసులు, ఆర్.నాగేంద్ర, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డీటీ మనుగడకు తండ్రి తనయుల హామీ

**విశాలాంధ్ర-శింగనమల:** ఆర్డీటీకి సంబంధించిన ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ విషయమై అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కి వినతి చేశారు. నేతలందరూ ఆర్.డి.టి. సంస్థ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ ఆర్డిటిని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటు న్నామని, కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నా యని తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఆర్డిటి గురించి ప్రత్యేక దృష్టి సారించారని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆర్డిటిని కలిసికట్టుగా కాపాడుకుంటామని. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దశాబ్దాలుగా విద్య, వైద్యాన్ని పేదలకు అందిస్తున్న ఆర్డిటిని జిల్లా ప్రజా ప్రతినిధులమంతా ఐకమత్యంతో కాపాడుకుం టామన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నట్లు తెలిపారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**విశాలాంధ్ర-ఉరవకొండ:** మండలం చిన్న ముష్టూరు గ్రామానికి చెందిన నరేంద్ర (40) మద్యానికి బానిసగా మారి మంగళవారం తెల్లవారుజామున ఇంటి సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఉరవకొండ పోలీసులు తెలిపారు. నరేంద్రకు కొడుకు, కూతురు, భార్య ఉన్నారని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆరోగ్యకర మండలంగా తీర్చిదిద్దుతాం

**విశాలాంధ్ర-రాప్తాడు:** ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 అనే దార్శనికతతో 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించుకుందని ఇందులో భాగంగా రాప్తాడు మండలాన్ని దృఢమైన ఆర్థిక వ్యవస్థగా సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన మండలంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పీ4- జి .ఎస్.డబ్ల్యు.ఎస్ యాప్‌పై గ్రామ సచివాలయాల సిబ్బందికి పేదరిక నిర్మూలనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో ఆర్థిక వృద్ధి సాధించడం, తలసరి ఆదాయాన్ని పెంచడం, పేదరికం లేని, ఉపాధి కల్పనతో కూడిన మండలంగా రాప్తాడును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భానురేఖ, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ప్రహరీ పునర్నిర్మించండి

**విశాలాంధ్ర-కూడేరు:** మండల.పరిధిలోని కమ్మూరు వద్దఅగ్రిగోల్డ్ వెంచర్లో. నిర్మించిన ప్రహరీ గోడ సెక్యూరిటీ రూమ్‌ను కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారని, వాటిని తిరిగి యాదవిధిగా నిర్మించాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్ భాషకు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి. అగ్రిగోల్డ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వరలు వివరించారు వెంచర్ లేకపోవడంతో అసాంఘిక కార్య కలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు వెంటనే వాటిని పునర్మించి అగ్రి గోల్డ్ వెంచర్‌ను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ జిల్లా అధ్యక్షులు నారాయణప్ప సభ్యుల శ్రీరాములు సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర సహాయ కార్యదర్శి మల రాయుడు. రైతు సంఘము మండల. కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు

**విశాలాంధ్ర -రాయదుర్గం :** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ,మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ గ్రామ ఎస్.ఎచ్ జి.కమ్యూనిటీ కోర్డినేటర్ వనజ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన, అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్ -1097 గూర్చి, గవర్నమెంట్ హాస్పిటల్ ఉచిత సేవలు తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు కరపత్రాలు, గ్రామ ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ, సీసీ వనజ నాగమణ జ్యోతి,, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**విశాలాంధ్ర-యాడికి :** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు మంగళవారం విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి తెలిపారు. తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి సహకారంతో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబ్ మేళాకు 50కి పైగా నేషనల్ మల్టీ నేషనల్ కంపెనీలు నిర్వహించగా నిరుద్యోగ అభ్యర్థులు 266 మంది అభ్యర్థులు పాల్గొనగా, 149 అభ్యర్థులు ఎంపికయ్యారని..54 మందికి నియామకపత్రాలు పొందారని తెలిపారు. ఒకేసారి మండలంలో 54 మందికి ఉద్యోగం రావడంతో మండల ప్రజలు సంతోష పడుతూ ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకు రుణాలపై అవగాహన కార్యక్రమం

**విశాలాంధ్ర-గుంతకల్లు:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వనిధి దే సమృద్ధి యోజనలో భాగంగా లోక కళ్యాణమేల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ ఆఫీసర్ టిపిఆర్ఓ ఎస్ వి ప్రసన్న బాబు హాజరైనారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ అధ్యక్షతన జరిగింది. అనంతరం డిస్టిక్ ఆఫీసర్ టిపిఆర్ఓ ప్రసన్న బాబు మాట్లాడుతూ పి ఎం స్వామి ది 1.0 యందు నేటి వరకు పెండింగ్లో ఉన్న రుణాలకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. టీఎంసీ కిరణ్ మాట్లాడుతూ బ్యాంకు వారు రిజెక్ట్ చేసిన అప్లికేషన్ తిరిగి వాటికి ఈ కేవైసీ చేసి బ్యాంక్‌కి సబ్మిట్ చేశామని.. డిజిటల్ పేమెంట్‌ల ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలని అన్నారు. ప్రస్తుతం వీటితో పాటు పీఎంఎస్ అనేది 2.0 నేటి నుండి ప్రారంభం కానుందని తెలియజేశారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు లోక కళ్యాణ మేళాలు నిర్వహిస్తామనిఅ అన్నారు. అర్హులైన వారిని బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తామని, ఈ పథకం డిసెంబర్ 31 2030 దాకా పొడిగించామని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి విడత 10 నుండి 15 వేలు రెండవ విడత 20 నుండి 25 వేలు మూడవ విడత 50 వేలు రుణాలు పొందవచ్చన్నారు. డాక్టర్ జయవర్ధన్ మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, టీపిఆర్ఓ మోహన్, మహిళా సంఘ సభ్యులు ఆర్పి సరస్వతి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో కార్యదర్శులే కీలకం

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శులే కీలకమని గ్రామ సర్పంచ్లతో చర్చించి ప్రజా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిసారిం చాలని బొమ్మనహాల్ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీవో దేవదాస్ అన్నారు. మంగళవారం బొమ్మనహాల్ ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో గ్రామ పంచాయతీల సర్పంచ్లు, కార్యదర్శులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. తొలిరోజు శిక్షకులు గ్రామ పంచాయ తీల అభివృద్ధిపై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ద్వారా అందే నిధులతో అభివృద్ధి జర పాలన్న ఆలోచన కాకుండా స్థానికంగా ఆదాయ వనరులు పెంపుదలకు కృషి చేయాల్సిన అవసరంఉంది .ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నుండి వర్మి కంపోస్ట్ ఎరువుల అమ్మకాల ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పల్లవి, శివన్న, బాబా ఫక్రుద్దీన్, కృష్ణారావు, గోవింద్ రెడ్డి, చిన్న ఎల్లప్ప, అశోక్ కుమార్, రాధాకృష్ణ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారం-సంపూర్ణ ఆరోగ్యం

**విశాలాంధ్ర-విడపనకల్లు:** విడపనకల్ మండలం పాల్తూరు గ్రామంలో రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్ బ్యులారాణి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి, పీడీ నాగమణి, సీడీపీఓ శ్రీదేవి, ఏసీడీపీఓ ఎల్లమ్మ, డిస్టిక్ కోఆర్డినేటర్ రామ్మోహన్ హాజరయ్యారు ఎంపీపీ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని, బాల్యదశ సంరక్షణకు తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోని శిశుపోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయకుమారి, పుష్పావతి, అంగన్వాడీ టీచర్స్ దుర్గాదేవి, హేమలత పాల్గొన్నారు.

## విద్యుత్తు దీపాల వితరణ

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్ :** మండలంలోని హరేసముద్రం, బొలనగుడ్డం గ్రామల పంచాయతీలకు జిందాల్ సా కంపెనీ తరఫున రూ..5 లక్షలు విలువ చేసే 50 ఎస్ఈడీ వీధి విద్యుత్తు దీపాలను మంగళవారం వితరణ చేసినట్లు కంపెనీ ప్రతి నిధులు సుభాన్, రవికుమార్, శివప్రసాద్ తెలిపారు. రెండు గ్రామ సర్పంచులు తిప్పేస్వామి, గాదిలింగ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులు ఎల్ఈడీ బల్బులు అందజేశారు. హరే సముద్రం. గ్రామంలో రోడ్డు ప్రక్కన జంగల్ క్లియరెన్స్, రోడ్డు మరమ్మత్తులు చేసి రోడ్డు ఇరువైపులా మొక్కలను నాటారు. కార్యక్రమంలో సిబ్బంది సాహరా, మల్లేశప్ప, మోహన్ రెడ్డి, సర్పంచులు తిప్పేస్వామి, గాదిలింగ, మల్లికార్జున, ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీఆర్ఏల సమస్యలు న్యాయమైనవని ప్రభుత్వం వాటిని వెంటనే పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య మంగళవారం ఒక ప్రకటనలో యాదవ్ పేర్కొన్నారు. అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్ ఇవ్వాలని, పేస్కేల్ అమలు చేసి 21 వేల రూపాయలు జీతం ఇవ్వాలని, విధులు నిర్వహించలేని వీఆర్ఏల స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు. అర్హత కలిగిన వీఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వానికి పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు అండగా ఉంటామని వారి సమస్యలకు సిపిఐ పార్టీ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు.

# జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయండి

## - కలెక్టర్ శ్యాం ప్రసాద్

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** జిల్లాలో చేపడుతున్న జాతీయ రహదారులు, సోలార్, ఏపీఐఐసీ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారులకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు, తహసిల్దారులు, ఎన్‌హెచ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల పనులను నవంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని రహదారులకు సంబంధించిన భూసేకరణ ఎక్కడైనా పెండింగ్లో ఉంటే త్వరిత గతిన పూర్తి చేయాలని, పరిష్కారం కానీ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. జాతీయ రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటాలన్నారు. అదేవిధంగా సోలార్ ప్లాంట్లకు సంబంధించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూసేకరణ చేసి ఏపీఐఐసి వారికి అప్పగించాల్సి ఉంటుందన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ శాఖ అధికారులు, ఇంధన వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గార్మెంట్స్ తయారీ పరిశ్రమ సందర్శన

**విశాలాంధ్ర-గోరంట్ల:** మండలం లోని గుంత పల్లి వద్ద గల టెక్స్ పోర్టు ఓవర్సీస్ గార్మెంట్స్ తయారీ పరిశ్రమను మంగళవారం కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సందర్శించారు, ఈ పరిశ్రమలోని వివిధ విభాగాలను కలియతిరిగి తయారీ విధానాన్ని యాజమాన్యం ద్వారా తెలుసుకున్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో వసతి సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు, పరిశ్రమలో రెడీమేడ్ గార్మెంట్స్ తయారుచేస్తూ దాదాపు 1500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని యాజమాన్యం వివరించారు, కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, పరిశ్రమల యాజమాన్యం హెచ్ఆర్ మేనేజర్ మహాదేవ్ గౌడ, ప్లాంట్ మేనేజర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా జయంతోత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయండి

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలకు ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సత్య సాయి బాబా వందవా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రికి ,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో జరుగుతున్న శాసన సభ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం అసెంబ్లీలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జన్మదిన వేడుకల సందర్భంగా నిధుల మంజూరు, అభివృద్ధి పనులు, వసతి ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతోత్సవాలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీతోపాటు దేశ విదేశాల నుంచి వివిఐపీలు ,వీఐపీలు పలు దేశాలకు చెందిన అధినేతలు , గవర్నర్లు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు విచ్చేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమని ఈ ప్రాంతానికి ప్రపంచ దేశాల నుంచి సత్యసాయి బాబా 100 వ జన్మదిన వేడుకలకు సుమారు 10 లక్షలకు పైగా బాబా భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులు రోడ్లు, డ్రైనేజీ త్రాగునీరు ,వైద్యం ,విద్యుత్ , చిత్రావతి సుందరీకరణ పనులకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రూ 105 కోట్ల తో డీపీఆర్ ప్రాజెక్టు పంపడం జరిగిందని వెల్లడించారు. బాబా జయంతోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, రైల్వే రవాణా సౌకర్యం కల్పించే

# ఆర్‌డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్‌కు కృషి చేస్తాం..

## మంత్రులు ఎమ్మెల్యేలు హామీ

**విశాలాంధ్ర-పెనుకొండ :** రాయలసీమ అభివృద్ధిలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సుమారు 50 సంవత్సరాలుగా రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్య, మౌళిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేసిందని.. ఆ సంస్థ ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్(ఎఫ్‌సీఆర్ఏ) రెన్యువల్‌కు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మంత్రులు, ఎంఎల్ఏలు, ఇతర ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ, జౌళి శాఖ మంత్రి ఎస.సవిత తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణితో కలిసి మాట్లాడుతూ ఆర్‌డీటీ విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వారి ఆదేశాలకు అనుగుణంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి అమిత్ షా, ఇతర మంత్రులను కలిసి ఎఫ్‌ఈఆర్ఏ) రెన్యువల్ కోసం విజ్ఞప్తి చేశామన్నారు. ఇదే విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లామని ఆ యన ప్రధాని నరేంద్రమోడితో మాట్లాడి రెన్యూవల్ చేయిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. ఆర్డీటీ పై కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఇతర నేతలకు అప్పగించినట్లు లోకేశ్ తెలిపారని వివరించారు. ఆర్డీటీపై వైసీపీ డ్రామాలు ఆడుతోందన్నారు. పేద ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు.

# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి..

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట అర్ధనగ్న నిరసన తెలిపారు. సంతోష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలపై దృష్టి సారించాలని,ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి వెంటనే ఖాళీలను భర్తీ చేయాలన్నారు .ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి తక్షణమే అందించాలన్నారు. యువత చదువుకున్నా ఉద్యోగాలు దొరకక నిరాశతో ఉన్నారని, వారికి భృతి ఇచ్చి కొంత ఊరట కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఖాళీగా ఉన్న ఎస్సీ/ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో టీచింగ్ -నాన్ టీచింగ్ సిబ్బంది, లైబ్రరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేస్తే వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. గ్రామ/వార్డు వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి, వాలంటీర్ల విద్యార్హత ఆధారంగా వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక మంత్రివర్గ కమిటీని ఏర్పాటు చేసి, నిరుద్యోగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకలరాజా, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి కమల్ భాష, జిల్లా నాయకులు ప్రవీణ్ ఫైరోజ్, జీలాన్ ఖాన్, గోవర్ధన్, ఇమ్రాన్, జీలాన్ భాష, కుమార్ తదితరాలు పాల్గొన్నారు.

# అగ్రిసెట్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు

**విశాలాంధ్ర-గుడిబండ:** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో 2025వ సంవత్సరం నిర్వహించిన ఫలితాలు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాలలో గుడిబండ మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.120 మార్కులకు 117 మార్కులను మందలపల్లి గ్రామానికి చెందిన బైరప్ప కమలమ్మ కుమారుడు చంద్రశేఖర్, సాధించగా కొంకల్లు గ్రామా నికి చెందిన మంజుల శివన్న దంపతుల కుమారుడు జి.ఎస్.జనార్ధన్ 120 మార్కులకు గాను 112 మార్కులు సాధించి ప్రతిభ చాటాడు. బంధుమిత్రులు తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# 25న సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర, తాడిమర్రి :** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో, బెంగళూరు వైట్ ఫీల్డ్‌లోని వైదేహి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సహకారంతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో తాడిమర్రి మండలం, పిన్నదరి గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతున్నదని సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్‌బాబు తెలిపారు. గురువారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు క్యాన్సర్, గుండె, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, న్యూరో సర్జరీ (వెన్నుముక నరాల సమస్యలు), ఈ.ఎన్.టి. వంటి విభాగాలలో ప్రముఖ నిపుణ వైద్యులు ప్రత్యేక వైద్యసేవలు అందించనున్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ సర్జరీ అవసరమున్న వారికి కూడా నిపుణుల సలహాలు అందించబడతాయి అని వివరించారు. ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బీ.పీ. ఆర్.బి.ఎస్. (రక్తంలో చక్కెర స్థాయి) పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారని వివరించారు. ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కల్పించబడుతుందని వెల్లడించారు. గ్రామస్తులు లబ్ధి పొందాలని కోరారు.

# రేషన్ స్మార్ట్ కార్డులు పరిశీలించిన జేసీ

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డును అందజేస్తామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో కొత్తగా ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను మంగళవారంపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ట్రాకింగ్ సౌలభ్యంతో రేషన్ కార్డులను స్మార్ట్ కార్డు రూపంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ స్మార్ట్ కార్డులను ఏ విధంగా పంపిణీ చేయాలి అనే దానిపైన సచివాలయ ఉద్యోగులకు డీలర్లకు సలహాలు సూచనలు చేశారు.అనంతరం సివిల్ సప్లై గౌడమ్ కోసం స్థానిక కేజీబీవీ పాఠశాల సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి తాసిల్దార్ నరసింహుడు, టౌన్ కన్వీనర్ కేశప్ప, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు అభివృద్ధి చెందాలి

## - క్రాంతికుమార్ మున్సిపల్ కమిషనర్

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోక కళ్యాణ్ పథకం చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి అధ్యక్షతన జరిగిన లోక కళ్యాణ్ అవగాహన సదస్సులో వీధి వ్యాపారులు బ్యాంకర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పి ఎం స్వా నిధి 2.0 లోక కళ్యాణ్ మేల పథకం ద్వారా చిరు వ్యాపారాలు చేసుకునే వారికి విడుదలవారీగా రుణాలు మంజూరు చేయబడుతుం దన్నారు. మొదటి విడత పదివేలు, రెండవ విడత 20,000, మూడవ విడతగా 50,000, ఇలా రుణం పెంచుకుంటూ వ్యాపారాల నిర్వహణ కోసం మంజూరు చేయడానికి బ్యాంకర్లు ముందుకు వస్తారన్నారు. తీసుకున్న రుణాన్ని సక్రమంగా కంతుల ప్రకారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. సకాలంలో కంతులు చెల్లించే వారికి 7 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుం దన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నామని చిరు వ్యాపారులు సహకరించా లన్నారు. మెప్మా టిఎంసి రమాదేవి, లోక కళ్యాణ్ మేళ విధి విధానాలు చిరు వ్యాపారులకు వివరించారు. అనంతరం ఉచిత ఆరోగ్య చికిత్సలు ఆరోగ్య సిబ్బంది అందించారు.

# 26న ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-ధర్మవరం:** మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అప్పరాచెరువు గ్రామంలోని పీర్ల చావడి వద్ద ఈనెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. బెంగళూరు వైట్ ఫీల్డ్‌లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు సహకారంతో క్యాన్సర్, గుండె, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, న్యూరో సర్జరీ (వెన్నుముక, నరాల సమస్యలు), ఇ.ఎన్.టి. వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రముఖ నిపుణ వైద్యులు ప్రత్యేక వైద్యసేవలు అందించనున్నారని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ సర్జరీ అవసరమున్న వారికి కూడా నిపుణుల సలహాలు అందించబడతాయని పేర్కొన్నారు. ఈసీజీ., ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి. మరియు ఆర్.బి.ఎస్. (రక్తంలో చక్కెర స్థాయి) పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయి అని తెలిపారు. అలాగే చికిత్స అవసరమైన వారికి డా. ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఆయుష్మాన్ భారత్ -పీఎంఆర్వై ద్వారా పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. వివరాల కోసం 7998256789, 9535197749 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా ఆర్‌పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఆర్పిఎఫ్ కార్యాలయంలో ఆర్పీఎఫ్ సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా ఆర్పిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రైల్వే ప్రయాణికులతో రైల్వే భద్రత గురించి అవగాహన కల్పించారు. సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే శాఖపై ఎవరైనా దాడులు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. రైల్వేలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని, ప్రయాణికులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెట్టుకోవడం వలన దొంగతనాలు, మోసాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైల్వే ప్రయాణికులకు ఆపదలో కానీ, ఏదైనా సమస్యలు ఏర్పడినచో రైల్వే శాఖ అధికారులకు తెలపవచ్చునని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో అనాధలకు బ్రెడ్లు, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని 60 మంది రోగులకు పండ్లను పంపిణీ చేశారను. ఎస్ఐ. కోటేశ్వరరావు, ఏఎస్ఐ. పుల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై సమీక్ష

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డిఓ మహేష్ మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను వివరించి, ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులు మరియు సవరణలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి అర్హత గల పౌరుడు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు కావాలని, డూప్లికేట్ లేదా బోగస్ పేర్లు లేకుండా జాబితా శుద్ధి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సమగ్ర, పారదర్శక , తప్పులులేని ఓటరు జాబితా సిద్ధం కావడానికి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమయానుసారం సమర్పించుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు.18 ఏళ్లు నిండిన యువత, మహిళలు , వెనుకబడిన వర్గాలు ఓటరు జాబితాలో తప్పక నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీలు అందించిన సూచనలు, ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన చర్యలు బూత్ లెవల్ ఆఫీసర్ల సహకారంతో తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కన్నుల పండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో అమ్మవారు రెండవ రోజు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారు బాల త్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. దాతలుగా జగ్గా వాణిశ్రీ జగ్గా మనోజ్ కుమార్ జగ్గా మణికిషోర్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలే ఈవో వెంకటేశులు పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు పార్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ఈవో వెంకటేశులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు మీనాక్షి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు సుదర్శనాచార్యులు విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ సభ్యులు, వాలంటీర్లు మహిళా మండలి పాల్గొన్నారు. పుట్టపర్తి రోడ్డులో గల శ్రీ త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు గాయత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు అన్ని ఏర్పాట్లు విజయవంతంగా కొనసాగించారు. గాంధీ నగర్ లో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు పద్మావతిదేవిగా.. రామ్ నగర్లో గల చౌడేశ్వరీదేవి అమ్మవారు పెద్దమ్మతల్లి దేవిగా దర్శనమిచ్చారు.

# కిటకిటలాడిన ఆలయాలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని శ్రీనివాస నగర్ లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు కూర్మా అవతార అలంకారంలో దర్శనమిచ్చారు. అదేవిధంగా తొగట వీధిలోని శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం కెపిటి వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు వాసవి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని మార్కెట్ వీధిలో గల భద్రావతి భావన రుషింద్రుల స్వామి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని యాదవ వీధిలో గల గాయత్రీ దేవి ఆలయంలో అమ్మవారు గౌరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తుల నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

# పీహెచ్‌సీ తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

**విశాలాంధ్ర-చిలమత్తూరు:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం శ్రీసత్య సాయి జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి ఫైరోజా బేగం ఆకస్మికంగా తనిఖీచేశారు. హాజరుపట్టి,కాన్పుల రిజిస్టరు, ఈహెచ్ఆర్ రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి గదులను పరిశీలించి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ప్రస్తుతం జరుగుచున్న స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మండల స్థాయిలో ఎలాజరుగు చున్నది అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లావణ్య,ఆయుష్ డాక్టర్ రోజా, సిహెచ్ఓ జయచంద్రకుమార్, పర్యవేక్షక సిబ్బంది పద్మావతి పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

**విశాలాంధ్ర-నంబులపూలకుంట:** మండలంలోని వెలిచెలమల పడమర నడింపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు జె. సనావుల్లా ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువుల వాడకం, ఉపయోగాలు లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువు, జనుము, జీలుగ, పిల్లి పెసర వాడి రసాయనిక ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు పండించడమే గాక పెట్టుబడులు గణనీయంగా తగ్గి నేలలో సారం వస్తుందన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జె. సనావుల్లా, మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి, మండల ఉద్యాన శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి శిరీష, ఆర్. ఎస్.కె సిబ్బంది పాల్గొన్నారు.

# 25న ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర-నల్లమాడ:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 25న గురువారం వైఎస్సార్ జిల్లా పుష్పగిరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహకులు లోకేష్, చంద్రలు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆధార్ కార్డు, ఆరోగ్యం శ్రీ కార్డు తప్పనిసరిగా తేవాలన్నారు. వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పౌష్టిక ఆహారంపై అవగాహన

**విశాలాంధ్ర-బుక్కపట్నం:** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని 8వ అంగన్ వాడి సెంటర్‌లో పోషణ మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. అందుబాటులో ఉండే పదార్థాలతో న్యూట్రిషన్ ఫుడ్, రాగి జావా ఏ విధంగా తయారు చేయాలో అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలను నాటారు. అంగన్వాడి టీచర్లు నాగమణి, గౌసియా భాను సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** 2025 .26 విద్యా సంవత్సరానికి గాను సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి ఇంటర్మీడియట్ తరగతులలో ప్రవేశానికి గడువు పొడిగించడం జరిగిందని. డీఈవో జి కృష్ణప్ప, వృత్తివిద్యాల అధికారి లాజర్, తెలిపారు. పదవ తరగతి చేరుటకు 14 సంవత్సరాలు ఉండాలని ఇంటర్మీడియట్ ప్రవేశానికి 15 సంవత్సరాలు నిండిన వారు ఇందుకు అర్హులు అన్నారు. అక్టోబర్ 31వ తేదీ లోపల 200 అపరాధ రుసుముతో ఫీజు చెల్లించాలన్నారు.

# రేషన్ డీలర్ల అధ్యక్షుడిగా పిచ్చిలి రెడ్డప్ప

**విశాలాంధ్ర-అమడగూరు:** మండల వ్యాప్తంగా నున్న 29 చౌక దుకాణాల డీలర్ల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డీలర్ల అధ్యక్షునిగా పిచ్చిలి రెడ్డప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తహసిల్దార్ రామ్నాథ్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఆర్ఐ. ఈశ్వరెడ్డి, తోటి డీలర్లు మర్యాదపూర్వకంగా పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ బియ్యం బఫర్ల సమస్యలు, డీలర్ల సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీలర్లు రంగారెడ్డి, నంజిరెడ్డి, బాలకృష్ణ, ప్రసాద్, అంజి,శంకర్ నాయుడు, భాస్కర్ రెడ్డి,కోటిరెడ్డి, గాయత్రి, ఈశ్వరప్ప, శీన, కృష్ణారెడ్డి, రమణ, భాస్కర్ రెడ్డి, రాధాకృష్ణ, జయచంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంతో ఉండాలి..

**విశాలాంధ్ర-తలుపుల:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ఆరోగ్య భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తలుపుల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆప్తాప్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ ఆరోగ్య వంతంగా ఉన్నప్పుడు ఆ కుటుంబం అంతా బాగుంటుంది అనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని.. ముఖ్యంగా సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ రక్త పోటు మధుమేహ పరీక్షలు నిర్వహించి, నోటి క్యాన్సరు, రొమ్ము క్యాన్సరు,గర్భాశయ క్యాన్సరు, కిషోర్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తలుపుల టీడీపి మండల కన్వీనర్ షేక్ ముబారక్ కో కన్వీనర్ రాజారెడ్డి , జనసేన మండల కన్వీనర్ జయవర్ధన్, బిజెపి మండల కన్వీనర్ వెంకటేష్ , మాజీ హాస్పెటల్ కమిటీ చైర్మన్ వీర భార్గవ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా వర్క్‌షాప్, ఆయుర్వేద దినోత్సవం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసులో పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిన పంచాయతీ అభివృద్ధి సూచిక (పిఎఐ 2.0) పై ఒక ముఖ్యమైన అవగాహన వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఎంపీడీవో సాయి మనోహర్ మాట్లాడుతూ సమావేశ మందిరంలో పంచాయతీల పనితీరును మెరుగుపరచడం, పారదర్శకత,సమగ్ర అభివృద్ధి సూచీలపై విస్తృతంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పిఏఐ - 1.0 నుండి 2.0 కు జరిగిన మార్పులు, డిజిటల్ డేటా ఆధారంగా పంచాయతీల అంచనా పద్ధతులు, గ్రామస్థాయి అభివృద్ధికి ప్రోత్సాహక పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమానికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జనార్ధన్‌రావు, పరిపాలనాధికారి, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు, ఎం.పి.టి.సీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొని పంచాయతీ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంపై అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్, ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యత, దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమాలు పంచాయతీల బలోపేతానికి, ప్రజారోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెబుతున్నాయిని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 24, సెప్టెంబరు 2025

## పిల్లల సంపూర్ణ వికాసానికి అంగన్వాడీ కేంద్రాలవి ముఖ్యపాత్ర

**విశాలాంధ్ర-రాప్తాడు:** పిల్లల సంపూర్ణ వికాసానికి అంగన్వాడి కేంద్రాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని సీడీపీఓ ఉమాశంకరమ్మ అన్నారు. 8వ పోషణ మాసోత్సవం సందర్భంగా అనంతపురం రూరల్ ప్రాజెక్టు పరిధిలో ఐసీడీఎస్ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రారంభ శిశు సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు, ఉచిత పోషకాహారం, ప్రారంభ విద్య ఆరోగ్య పరీక్షలు లభిస్తాయన్నారు. 0- 3 ఏళ్ల పిల్లల తల్లిదండ్రులకు కథలు ,బొమ్మల ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత, అనుబంధ పోషకాహారం, ఆటల ద్వారా నేర్చుకోవడం శుభ్రత అలవాట్లు, భాష, శారీరక అభివృద్ధి అంశాలను వివరిస్తూ చైతన్యం కల్పిస్తున్నామన్నారు. సర్పంచ్ శశికళ, సూపర్వైజర్లు నాగరత్న, హేమలత, ఝాన్సీ లీలాకుమారి, రత్నమ్మ, జ్యోతి, భారతి, టీడీపీ యువనేత ఉప్పర శీనా, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభ్రత అందరి బాధ్యత ..

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యతని డిప్యూటీ ఎంపీడీవో దేవదాస్ ,సర్పంచ్ ముక్కన్నా పేర్కొన్నారు. మంగళవారం ఉంతకల్లు గ్రామంలో తడి, పొడి, చెత్త సేకరణలో భాగంగా గృహాలను సందర్శించి ప్రజలకు చెత్త బుట్టలు అందించారు. గ్రామాల్లో తడి పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు. గ్రామ సమీపంలో ఏర్పాటు చేసే చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలకు పారీ శుద్ధ్య కార్మికులు తరలిస్తారని పేర్కొన్నారు. పరిసరాల్లో మురుగు నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## గజలక్ష్మిగా దర్శనమిచ్చిన ఉద్భవ మహా లక్ష్మ అమ్మవారు

**విశాలాంధ్ర-ఉరవకొండ:**

పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో కొలువైన శ్రీ ఉద్భవ మహాలక్ష్మి అమ్మవారి దసరా శరన్నవ రాత్రులలో భాగంగా మంగళవారం గజలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి కుంకుమ అర్చనలు, అభిషేక పూజలు చేశారు. అమ్మ వారిని పట్టు వస్త్రాల తో విశేష పుష్పాలంకరణ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు మయూరం బాలాజీ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నేడు బుధవారం ధాన్యలక్ష్మిగా ఉద్భవలక్ష్మీ అమ్మవారు. భక్తులకు దర్శనమిస్తారని అర్చకులు తెలిపారు.

## ప్రత్యామ్నాయ ఎరువులపై దృష్టి సారించండి

**విశాలాంధ్ర-రాప్తాడు:** ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ ఎరువులైన జనుములు, జీలుగులు, పిల్లి పెసర వంటి వాటిని పంటకాలానికి ముందుగా వేసుకొని 50శాతం పూత దశలో కలియదున్నడం వలన నత్రజని అధిక స్థాయిలో అందుబాటులోకి వస్తుందని ఏఓ కృష్ణచైతన్య సూచించారు. మంగళవారం మండలంలోని రాప్తాడు, గంగులకుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించగా ఎం.బండమీదపల్లి గ్రామంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి సీను ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ సుజిత, ఎంపీఈఓ రాజు, వీహెచ్ఏలు గిరి, నాగభూషణం, వీహెచ్ఏ అనుప పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తీర్చేందుకే పొలం పిలుస్తోంది..

**విశాలాంధ్ర-ఉరవకొండ:** రైతు సమస్యలను తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం చిన్న ముష్టూరు గ్రామాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సంక్షేమ పథకాలతో పాటు వేరుశనగ, ఆముదం, కంది, మొక్కజొన్న, మిరప, పప్పు శనగలాంటి పైర్లలో వచ్చే చీడపీడల గురించి వాటి యొక్క నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. మామిడి, చీని సపోటా, పంటలు కూడా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ సవరణపై సంబరాలు

**విశాలాంధ్ర-పామిడి:** జీఎస్టీలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ పామిడి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని అభినందిస్తూ నిర్వహించిన ఈ వేడుకకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చత్రపతి శివాజీ, ఎన్.టి. రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్న చాటుకున్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోడీ జీఎస్టీ రేట్లు తగ్గించారని, దీనివల్ల అనేకమంది లబ్ధి పొందుతారని చెప్పారు. దుకాణాల్లో కొత్త రేట్లను ప్రదర్శించి, వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని వ్యాపారులకు సూచించారు. బీజేపీ మండల అధ్యక్షులు అంజి నాయక్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు విదేశీ వస్తువులను కాకుండా, మన దేశంలో తయారైన వస్తువులనే కొనుగోలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.కె. కుమారస్వామి, రామ్ నరేష్, మనోజ్ కుమార్, పవన్ కుమార్, రామచంద్ర, రాము, శ్రీనివాసులు, చంద్ర, బొమ్మ మోహన్, గౌస్ పీరా, బులు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాలపై శిక్షణ

**విశాలాంధ్ర-యాడికి:** యాడికి రైతు సేవా కేంద్రంలో పంటకోత ప్రయోగాలపై సిబ్బందికి మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలలో పనిచేసే సిబ్బందికి పంటకోత ప్రయోగాల ప్రాముఖ్యత, విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పంట కోత ప్రయోగాలు నిర్వహించేటప్పుడు ముందుగానే ఉన్నతాధికారులకు తెలియజేయాలని దిగుబడి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అలా చేయని పక్షంలో ఆ గ్రామాలకు వచ్చే ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్లలో సమస్యలు తలెత్తుతాయన్నారు. వ్యవసాయ పథకాలలో పురోగతి పంట నమోదు ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని ప్రతి సర్వే నెంబర్లను పంట వేసి ఉన్న లేక బీడు భూములైన ప్రతీ రికార్డు ఆన్లైన్లో వచ్చేలాగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా అర్థగణాంక శాఖ సహాయ అధికారి శ్రీనివాస్ నాయక్ రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## చీడపీడల నివారణకు సూచనలు

**విశాలాంధ్ర-విడపనకల్లు:** విడపనకల్లు మండలం హవలిగి పాల్తూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఖరీఫ్ సీజన్లో వేసిన పంటల చీడపీడల నివారణ, ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. యూరియా నిరంతరం వాడటం వల్ల నేల పీహెచ్ తగ్గుతుందన్నారు. ఏఈఓ కైలాస్ రైతులు కిరణ్, తిప్పయ్య, గోపాల్ రెడ్డి, ఈదెప్ప పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

**విశాలాంధ్ర-అగళి :** అగళి మండలంలో ఏపీ జి ఎస్ డబ్ల్యూ ఎస్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలం అధ్యక్షులుగా ఆర్జిపల్లి గ్రామ సచివాలయం ఏఎస్ రాజు నాయక్, ఉపాధ్యక్షులుగా రావుడి గ్రామసచివాలయం ఆనంద్ బాబు, ట్రెజరర్ గా పి.బ్యాడిగెరా గ్రామసచివాలయం లికిత్ కుమార్ ఆర్గనైజర్గా హళ్లికెరా గ్రామసచివాలయం శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీగా వరలక్ష్మి ఎన్నుకొన్నారు

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ..

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని ఉరవకొండ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ తిప్పే నాయక్ పేర్కొన్నారు.మంగళవారం ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల సవరణ-2025, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారములు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్పెషల్ ఆఫీసర్ తిప్పే నాయక్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు కొన్ని ప్రదేశాలలో అవసరమని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా నూతనంగా జరిగే ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా మార్పులు, చేర్పులు చేయవచ్చని పేర్కొన్నారు.

ఓటర్ల సవరణ, వివిధ రకాల ఫారములు, కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. డబుల్ ఓటర్లను తొలగించాలని, పోలింగ్ బూత్ ఏరియాలోని ఆ ప్రాంతం వారి ఓటర్లు నమోదయాలో చూడాలని, ఓటర్ లిస్టులో ఓటరు ఫోటో నాణ్యతగా ఉండేలా చూడాలని రాజకీయ పార్టీల నాయకులు సూచించారు. ఈ సమావేశంలో ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తాసిల్దార్లు, ఎన్నికల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

### చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**విశాలాంధ్ర-కూడేరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ,చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం కలగళ్ల గ్రామంలోని యూత్‌ను గ్రామస్తులను ఉద్దేశించి ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెన్ హెచ్.ఐ.వి ఎయిడ్స్‌పై, సుఖవ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలపైన అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్.ఐ.వి ఎయిడ్స్, వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, ఆ వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలా సమాజములో కలసి జీవించాలి.. హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగం గురించి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఏపీశాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలానే హెచ్.ఐ.వి, ఎయిడ్స్ కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ రాజేశ్వరి, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భోజనపు ప్యాకెట్లు పంపిణీ

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని రైల్వే స్టేషన్లో సాయంత్రం ప్రశాంతి నిలయం నుండి విశాఖపట్నం జిల్లా పాడేరు పోవుటకు సేవాదళ్ సభ్యులకు 50 మందికి రాత్రి భోజనం కొరకు భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు శ్రీ సత్య సాయి సేవ సమితి2 సుబ్బదాసు భజన మందిరం టిఆర్టి సర్కిల్ నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ పుట్టపర్తి సాయిబాబా ఆశీస్సులు మేరకు ఈ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా రైల్వే ప్రయాణికులకు వివిధ సేవల రూపంలో సేవలు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచండి

**విశాలాంధ్ర -రాయదుర్గం :** రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యాలు మెరుగుపరచాలని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రభుత్వాన్నీ కోరారు. రాష్ట్ర శాసనసభలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో కామినేని శ్రీనివాసరావు మంత్రిగా ఉన్నప్పుడు వంద పడకల ఆసుపత్రిగా దీన్ని మార్చారని తెలియజేశారు. అందుకు అనుగుణంగా అదనపు భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించారన్నారు. వైకాపా ప్రభుత్వం ఆస్పత్రి గురించి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి చేయాలని విన్నవించారు. 22 మంది వైద్యులను కేటాయించాలని ప్రస్తుతం కేవలం 6 మంది మాత్రమే ఉన్నారన్నారు. ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు, ఇతరత్రా మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

## నక్కనదొడ్డిలో పొలం పిలుస్తోంది

**విశాలాంధ్ర-గుంతకల్లు :** మండలంలోనీ నక్కనదొడ్డి, ఎన్.తిమ్మాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ముఖ్య అతిథులుగా వ్యవసాయ అధికారి లీనా వసుంధర హాజరైనారు. ఆమె మాట్లాడుతూ సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు ఆఖరి తేదీ 30.9 .2025 వరకు చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రం లకు యూరియాను పంపిణీ చేశామని, రైతులందరూ వరి, మొక్కజొన్న మిరప పంటలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివాని, వీఏఏ భార్గవి, రైతులు గంగాధర్, మస్తాన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, బ్రహ్మానందరెడ్డి, రాజేష్ సచివాలయం సిబ్బంది రాజేష్ పాల్గొన్నారు.

## థామస్ మన్రో భూములను రక్షించండి

**విశాలాంధ్ర-చిలమత్తూరు :** మండల పరిధిలోని కోడూరు థామస్ మన్రో భూములను సంరక్షించాలని మంగళవారం ప్రభుత్వాన్ని వైసీపీ మండల కన్వీనర్ ఎస్. రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. వ్యాపారాల పేరుతో భూములను ఆక్రమణ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సుమారు 70 ఎకరాల థామస్ మన్రో భూములపై అధికారులు లెక్కలు తేల్చి సంరక్షించాలని డిమాండ్ చేశారు. దుకాణాల ఏర్పాటు చేసుకునేందుకు వేలకు వేలు వసూళ్లు చేస్తున్నట్లు సోషియల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోందని, ప్రజలు కూడా బహిరంగంగా చర్చించుకుంటున్నారన్నారు. తోపులో శాశ్వత భవనాలు కూడా నిర్మించుకున్నారని వాటిని కూడా తొలగించాలన్నారు.

## కార్మికుల రుణం తీర్చుకోలేనిది...

**విశాలాంధ్ర-గోరంట్ల:** ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న పారిశుధ్య కార్మికుల రుణం తీర్చుకోలేనిదని, ఎంత దుర్వాసన వస్తున్న పరిసరాల పరిశుభ్రత డ్రైనేజీలా శుభ్రత చేస్తున్నారని పేర్కొన్నారు. గోరంట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 80 మంది పంచాయతీ కార్మికులకు దసరా పండుగ కానుకగా ఇస్తున్న బట్టలు నిత్యవసర సరుకులు చెప్పులు పంపిణీ చేశారు. సందర్భంగా కార్మికుల సేవలను కొనియాడారు, తెల్లవారుజాము నుండి పట్టణ పరిశుభ్రతలో పంచాయతీ కార్మికులు నిమగ్నమవుతారని తెలిపారు, కార్యక్రమంలో ఎంపీడీవో కమలాబాయి, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి,మాజీ సర్పంచ్ నరేష్,మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి,మండల బీజేపీ అధ్యక్షుడు బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, జనసేన సంతోష్, మండల టిడిపి నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్,షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, వార్డు సభ్యులు సుబహాన్, గంగం పల్లి సుబహాన్,రాజారెడ్డి, పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ వనరులకు బహిరంగ వేలం

**విశాలాంధ్ర-ఉరవకొండ:** మండలంలోని పెన్నహోబిలంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి సంబంధించి ఆదాయ వనరులకు మంగళవారం ఆలయ ఆవరణలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. పర్యవేక్షణ అధికారి నరసింహ రాజు, ఆలయ ఇంచార్జ్ కార్యనిర్వాహణాధికారి తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. కలుగలుపు బియ్యం, బేడలుకు నిర్వహించిన వేలం పాటల్లో కోనాపురం గ్రామానికి చెందిన రాము అనే వ్యక్తి కేజీ 20 రూపాయలకు కొనుగోలు చేసేందుకు పాటను దక్కించుకున్నారని తెలిపారు. ప్రోగు చేసిన తలనీలాలు హక్కుకు పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కుకు సరైన పాటరానందున వాటి వేలంపాట నిలుపుదల చేసి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే దేవాలయనికి సంబంధించిన భూములు కౌలుకు ఇచ్చేందుకు నిర్వహించిన వేలం పాటకు ఎవరు ముందుకు రానందున వీటిని కూడా వాయిదా వేసామని కార్య నిర్వహణ అధికారి తెలిపారు కార్యక్రమంలో టిడిపి నాయకులు రాయపల్లి నాగరాజు, మోపిడి గోవిందు, పెద్దానుపల్లి నరేష్, పోలీసులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేష్ మృతిపై విచారణ జరపాలి

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామానికి చెందిన మీనుగా వెంకటేశు, లక్ష్మీదేవి కుమారుడు ఎం రాజేష్(22) అనంతపురం ప్రభుత్వంలోని డాక్టర్లు నిర్లక్ష్యం కారణంగా ఈ సంవత్సరం జూలై 5 వ తేదీన మృతి చెందారని. ఈ మృతి పై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను దళిత గిరిజన హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు మీనగా గోపాల్ మంగళవారం విజయవాడలో కలిసి విజ్ఞప్తి చేశారు. కాలుకు చిన్న గాయం అయితేజూలై 4వ తేదీన రాజేష్‌కు ప్రభుత్వాసు పత్రి డాక్టర్లు కాలుకు ఆపరేషన్ చేశారని మరుసటి రోజే రాజేష్ మృతి చెందాడని తెలిపారు. ఈ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుడి నిరుపేద కుటుంబమని వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ తల్లిదండ్రులు వెంకటేశు లక్ష్మీదేవి కూడా జవహర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

## శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** దసరా

శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో అమ్మవారు ఆయా రోజులవారీగా భక్తాదులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని సాలే వీధిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో అదేవిధంగా సాలే వీధిలోని అంబా భవాని దేవాలయంలో అమ్మవారు శాకాంబరీ దేవి అలంకరణలో, పుట్లమ్మ గుడిలో గౌరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణములోని శివానగర్ కేశవ నగర్‌లోని శ్రీ విజయ చౌడేశ్వరి దేవి ఆలయంలో గౌరీ దేవిగా.. టీచర్స్ కాలనీలో చౌడేశ్వరి దేవి అమ్మవారు శైలపుత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయాలు భక్తాదులతో కిట కిటలాడాయి.

## గ్రంథాలయాల ఆధునికీకరణ పట్ల హర్షం

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** రాష్ట్రంలోనే గ్రంథాలయాలను ఆధునీకరణ చేసి వాటిని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, శాసనసభలో ప్రకటించడం పట్ల. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే జయరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జే నాయక్ ,తెలిపారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు నిర్మాణం. మంగళగిరిలో 150 కోట్లతో నూతన గ్రంథాలయాన్ని నిర్మిస్తామని ఆయన తెలిపారు అన్నారు. గ్రంథాలయాలకు చెల్లించవలసిన చెస్సును మున్సిపల్ కార్యాలయాలు పంచాయతీ కార్యాలయాల ద్వారా ఆ నిధులు నేరుగా గ్రంథాలయాలకు జమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వన్ లైబ్రరీ వన్ సబ్ క్రిషన్, రాష్ట్రంలో ఉన్న వాటికి తీసుకెళ్తామని దీనితో పాటు గ్రంథాలయంలో ఏ పుస్తకం ఉందో లేదో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. 010 ఈ జీవో ద్వారా ఉద్యోగులకు జీతాలు చెల్లించాలన్నారు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని .. లైబ్రేరియన్లకు పదోన్నతి కల్పించాలని కోరారు.

## సేంద్రీయ ఎరువులతో పంటలకు మేలు

**విశాలాంధ్ర-నల్లమాడ :**



మండలంలోని అరవాండ్లపల్లితండా గ్రామం పొలంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి రంగాచారి రైతులకు సేంద్రీయ ఎరువులు అయిన ఎఫ్ వైఎస్ అనగా పశువుల ఎరువు వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. జీవన ఎరువులు అయిన అజోల్లా అజటోబాక్టర్ గురించి వివరించారు. రైతులు విపరీతంగా రసాయన ఎరువులు వాడడం వలన కలిగే నష్టాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విహెచ్ఏ శిరీష, రైతులు పాల్గొనడం జరిగింది.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**విశాలాంధ్ర-కణేకల్లు:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వినియోగదారులకు మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను గత ప్రభుత్వం లాగా ఎవరి ఫోటోలు వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ రేషన్ కార్డులను రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కనేకల్ పట్టణంలో దిగివగేరి స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమ బెల్లి జిలాన్ ఆధ్వర్యంలోనూ రేషన్ కార్డులను అర్హులైన వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు 134 బూత్ కన్వీనర్ బెల్లీ జిలాన్,కే చంద్ర,జావిద్,వలి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరీ దేవిగా పెద్దమ్మతల్లి

**విశాలాంధ్ర-యాడికి:**

మండల కేంద్రంలో శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు మంగళవారం శ్రీ బాలా త్రిపుర సుందరిదేవి అలంకారంలో పెద్దమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి వేద పండితులు హోమాలు నిర్వహించి ప్రత్యేకం గా తెప్పించిన సన్నాయి వాయిద్యం భక్తి పాటలతో ఉదయాన్నే సుప్రభాత సేవ పంచామృత అభిషేకం, గంగపూజతో నూతన వస్త్రాల కంచి పట్టు చీరలు సమర్పణ మహా మంగళహారతి తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. సాయంత్రం కుంకుమార్చన లలితా సహస్రనామా వళి మణిద్వీప వర్ణన భక్తిపాటలతో పంచహారతులు ఘనంగా నిర్వహించారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ వృద్ధి

**విశాలాంధ్ర-రాప్తాడు:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం వృద్ధి చెందుతుందనిడాక్టర్ శివకృష్ణ తెలిపారు. మంగళవారం ప్రసన్నాయపల్లి సచివాలయ పరిధిలోని చిన్మయనగర్‌లో "ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ మహిళలు రోజువారీ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.శశికళ, టీడీపీ యువనేత ఉప్పర శీనా, సీడీపీఓ ఉమాశంకరమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## టీడీపీ మండల ఉపాధ్యక్షుడిగా భోజరాజు

**విశాలాంధ్ర-గుడిబండ :** టీడీపీ గుడిబండ మండల ఉపాధ్యక్షులుగా చిగతుర్పి భోజరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా భోజరాజు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారణమైన ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులను ఆదుకోవాలని మాజీ జిల్లా అగ్రిగోల్డ్ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మంగళవారం కలెక్టరేట్ లో కలెక్టర్ శ్యాం ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో వ్యవసాయ పరిస్థితుల గురించి కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో రెండు లక్షల హెక్టార్లలో వేరుశనగ, కంది, మొక్కజొన్న తదితర పంటలు వర్షాధారం పైనే ఆధారపడి ఉన్నాయన్నారు. 65 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు సాగులో ఉన్నాయన్నారు. ఇందులో మామిడి, టమోటా, వక్క, దానిమ్మ, అరటి, బొప్పాయి వంటి పంటలు ఉన్నాయన్నారు. ఈ పంటలన్నీ బోరు బావుల కింద సాగు అవుతున్నాయి అన్నారు అయితే రైతులకు మార్కెట్ సౌకర్యం లేక గిట్టుబాటు ధరలు లభించక రైతులు నష్టపోతున్నారన్నారు. జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఉపాధి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం చిరుధాన్యాలు, ఉద్యానవన ఉత్పత్తులకు ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటుతోపాటు మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లా వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం మంజూరు చేసిందన్నారు. ఈ కేంద్రాన్ని పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసి నూతన వంగడాలు అభివృద్ధికి రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పట్టు పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని పట్టు రైతులకు సరైన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించాలని కోరమన్నారు.

## స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్

**విశాలాంధ్ర-నంబులపూలకుంట :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యకరమైన మహిళలు - బలమైన కుటుంబాలు) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్పెషలిస్ట్ డాక్టర్ రమేష్ నాయక్ ఓపీ సేవలు అందించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి మహిళ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకుని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రక్త పరీక్షలు, బీపీ, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్, సంక్రమిక-అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్, రక్తహీనత, స్త్రీల ఆరోగ్య సమస్యలకు చికిత్సలు అందించారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత వివరించారు. పౌష్టికాహారానికి సంబంధించిన స్టాళ్లు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు రామమోహన్, బాబ్జాన్, వైద్యాధికారులు ఆనంద వర్ధన్, బాలాజీ నాయక్, సిహెచ్‌వో నాగలక్ష్మి, సూపర్వైజర్ మహేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** సోమవారం గుండెపోటుతో మృతి చెందిన ఉపాధ్యాయుడు నాగేంద్ర, కుటుంబాన్ని గుడిబండ ఎంఈఓ 1 ప్రసాద్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన గుడిబండ మండలం మదన కుంట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిటి ఎంటిఎస్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను. అంత్యక్రియలకు ప్రభుత్వం తరపున రూ.25 వేలను ఆయన భార్య శాంతికి అందజేశారు.ఎంఈఓ సోమశేఖర్, చిలమత్తూరు హనుమంత రెడ్డి, ఏ ఎస్ ఓ చంద్రమోహన్, ఉపాధ్యాయులు దివాకర్, లలిత, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి లేక ఇక్కట్లు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సెలవుపైన వెళ్లడంతో పలు సమస్యలపైన వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈయన గత మార్చిలో కూడా నెల రోజులు సెలవు పైన వెళ్లడంతో అప్పుడు కూడా మార్కెట్ వేలాలు వేయడానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. పంచాయతీ కార్యాలయంలో తనకు సమస్యలు ఏర్పడినప్పుడు సెలవు పైన వెళ్లడం ఆయనకు ఆనవాయితీ అయింది. తక్షణమే ఇక్కడ ఇంచార్జ్ కార్యదర్శి నియమించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి .. డీపీఓ సమత

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున పారిశుద్ధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని. జిల్లా డిపిఓ సమత, తెలిపారు. కొత్త చెరువులో వీధులలో అపరిశుభ్రంగా ఉన్నాయని పత్రికలలో వార్తలు కూడా రావడంతో మంగళవారం గ్రామంలో పలు వీధులలో పర్యటించి రోడ్ల పైన చెత్తాచెదారం వేయకూడదని ప్రజలకు సూచించారు. అన్నపూర్ణ హోటల్ వెనుక భాగాన రోడ్డుపైనే మురికి నీరు చెత్తాచెదారం ఉండడంతో దుర్వాసనలు రావడంతో ఆమె గ్రామపంచాయతీ సిబ్బందిపై మండిపడ్డారు. ప్రజలు తడి చెత్త పొడి చెత్తను తమ ఇళ్లలోనే బుట్టలో వేసుకొని పంచాయతీ వాహనాలు వచ్చినప్పుడు వారికి అందజేయాలన్నారు. సచివాలయ కార్యదర్శి అజయ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**విశాలాంధ్ర-పెనుకొండ :** మండల పరిధిలోని వెంకటగిరి పాలెం గ్రామంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కే.ఆంజనేయులుకి, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ సెక్రటరీగా పనిచేసిన ఎంఆనంద్ కి ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులుగా ఉంటూ బెస్ట్ టీచర్ అవార్డు పొందిన ఎం.లింగమూర్తి కి ,డీకే రేణుక రమణకి, పీడీఎం ఆదినారాయణకి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అవార్డు పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన విద్యార్థులకు, అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు అవసరమైన 12 కుర్చీలు ప్రోగ్రామ్స్‌కు అవసరమయ్యే మైక్‌ను అందజేశారు. అదేవిధంగా మెగా డీఎస్సీ 2025 లో సెలెక్ట్ అయిన కెవి రూపా దేవి ఎస్ ఏ ఫిజిక్స్, బోయ మారుతి ఎస్ఏ సోషియల్ వారిని పూర్వ విద్యార్థుల సంఘం తరపున అభినందించారు. అదేవిధంగా పూర్వ విద్యార్థుల సంఘం సేవలను అభినందిస్తూ అవార్డు గ్రహీత జి.లింగమూర్తి రూ.10 వేలు , పీడీఎం ఆదినారాయణ రూ.5 వేలు విరాళంగా ప్రకటించారు, అందుకుగాను పూర్వ విద్యార్థుల సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, జాతీయ అవార్డు గ్రహీత అయినటువంటి శ్రీనివాసులు రిటైర్డ్ టీచర్ అశ్వత్థ నారాయణ రెడ్డి, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, ఇతర డిపార్ట్మెంట్ ఉద్యోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.